BCINEET OTT DISTRIBUTION RELEASE

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE


GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 122 | శుక్రవారం | 15-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938

## మళ్లీ వచ్చిన IBOMMA

### కొత్త సినిమాలతో ఇంటర్నెట్‌లో ప్రత్యక్షం




కొద్ది నెలల క్రితం వరకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా IBOMMA చర్చనీయాంశంగా మారింది. ఈ యాప్ నిర్వహాకుడు రవిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసి అతనితోనే యాప్ ను తొలగించారు. నాటి నుంచి ఇంటర్నెట్ లో IBOMMA వెబ్ సైట్ కనిపించకుండా పోయింది. అయితే బెయిల్ పై జైలు నుంచి రవి విడుదలైన కొద్ది రోజులకే.. మరోసారి ఇంటర్నెట్ IBOMMA వెబ్ సైట్ ప్రత్యక్షమైంది. Bappam పేరుతో ఉన్న లింకుపై క్లిక్ చేసిన వెంటనే నేరుగా ఐ బొమ్మ ఓపెన్ అవుతుంది. అందులో 2026 సంవత్సరానికి సంబంధించిన అన్ని కొత్త సినిమాలు కనిపించడంతో అంతా ఆశ్చర్యానికి గురవుతున్నారు. దీంతో మరోసారి సినిమా నిర్మాతల్లో ఆందోళన మొదలైంది. గతంలో చిన్న, పెద్ద సినిమా అనే తేడా లేకుండా రిలీజైన 24 గంటల్లోపే ఈ సైట్ లో పైరసీ, HD ప్రింట్ లతో సినిమాలు రావడం నిర్మాతలను కలవరపెట్టిన విషయం తెలిసిందే.




## వివాదంలో నటుడు అలీ

### వారికి క్షమాపణలు

టాలీవుడ్ సీనియర్ నటుడు, కమెడియన్ అలీ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. ఓ సబ్బుకు సంబంధించిన యాడ్ లో హిందువుల మనోభావాలు దెబ్బతిశాడని తీవ్ర ఆరోపణలు వచ్చాయి. దీంతో హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. వివరాల్లోకి వెళితే.. ఇటీవల సోషల్ మీడియాలో ఫేమస్ అయిన ఘర్ సోఫ్ .. యాడ్ లో నటుడు అలీ పాల్గొన్నారు. అందులో సబ్బు కి లక్ష్మీ పూజ చేయడం కనిపించింది. బ్యాక్‌గ్రౌండ్‌లో లక్ష్మీదేవి మంత్రాలు వినిపించాయి. దీంతో హిందూ సంఘాలు తీవ్ర అభ్యంతరం చేస్తూ.. అలీని బాయ్‌కాట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వివాదం ముదరడంతో క్షమాపణ చెప్పిన అలీ గతంలో చేసిన ఓ సినిమాలోని సన్నివేశం ఆధారంగా యాడ్ రూపొందించారని వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు.



## ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు

## గుడ్ న్యూస్

జూనియర్ ఎన్టీఆర్ వరుస సినిమాలతో దూసుకు వెళ్తున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమాతో పాన్ ఇండియా స్టార్ హీరోగా మారిపోయిన జూనియర్ ఎన్టీఆర్, ప్రస్తుతం మూడు సినిమాలు లైన్ లో పెట్టారు. అయితే ఈ మూడు సినిమాల నుంచి ఒకే రోజున అప్డేట్స్ ఇచ్చేందుకు ఆయా చిత్ర బృందాలు సిద్ధమవుతున్నట్లు ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు మార్చి 20వ తేదీన అన్న సంగతి తెలిసిందే.

ఆ రోజున ప్రశాంత్ నీల్–ఎన్టీఆర్ కాంబినేషన్ లో వస్తున్న డ్రాగన్ మూవీ గ్లింప్స్ వదలనున్నారు. 19వ తేదీ అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఈ అప్డేట్ రానున్నట్లు టాక్. అటు గాడ్ ఆఫ్ వార్ సినిమాపై అనౌన్స్ మెంట్ రాబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాను త్రివిక్రమ్ చేస్తున్నారు. అటు దేవర 2 సినిమాకు సంబంధించిన పోస్టర్ మే 2వ తేదీన రిలీజ్ చేసేందుకు కొరటాల శివ కూడా రెడీ అయినట్లు టాక్ నడుస్తోంది. అంటే ఒకే రోజున మూడు అప్డేట్లు రాబోతున్నాయన్నమాట. ఈ విషయం తెలిసిన ఎన్టీఆర్ ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు.

## 'జైలర్ 2'

### ఇప్పట్లో రానట్టేనా?

రజనీకాంత్ – నెల్సన్ దిలీప్ కుమార్ కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ మూవీ 'జైలర్ 2'. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను సెప్టెంబర్ 4వ తేదీకి వాయిదా వేసే ఆలోచనలో చిత్రబృందం ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి మేకర్స్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన రానప్పటికీ, ఫిల్మ్ నగర్లో ఈ చర్చ జోరుగా సాగుతోంది. ఎందుకంటే ఇప్పటి వరకు షూట్ చేసిన కొన్ని సీన్లు ఆశించిన స్థాయిలో రాలేదని చిత్రబృందం భావిస్తోందట. దీంతో ఎడిటింగ్ టేబుల్ వద్దే కొన్ని మార్పులు చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

దీనికి ఇంకా దాదాపు నెల రోజుల పాటు చిత్రీకరణ ఇంకా బ్యాలెన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అంతే కాదు ఇతర నటీనటుల క్యామియో రోల్స్‌కు సంబంధించిన డేట్స్, స్క్రీన్‌ప్లే సర్దుబాట్ల వల్ల కొంత గందరగోళం ఏర్పడిందని, అందుకే ఇంత ఆలస్యం జరుగుతోందని ఇండస్ట్రీ టాక్. ఇక పార్ట్ వన్ బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో, సీక్వెల్ విషయంలో ఎక్కడా తగ్గకూడదని నిర్మాతలు భావిస్తున్నారు. అందుకే నాణ్యత కోసం ఎంత సమయమైనా తీసుకోవాలని టీమ్ ఫిక్స్ అయ్యింది. ప్రస్తుతానికి అభిమానులు ఈ వార్త విని కొంత నిరాశ చెందుతున్నా, రజనీకాంత్‌ను మరోసారి పవర్‌ఫుల్ యాక్షన్ రోల్‌లో చూడటానికి మాత్రం సిద్ధంగా ఉన్నారు. త్వరలోనే కొత్త రిలీజ్ డేట్‌పై ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.



## 'మండాడి'

### రిలీజ్ డేట్ ఫిక్స్




కోలీవుడ్ విలక్షణ నటుడు సూరి, టాలీవుడ్ వెర్సటైల్ హీరో సుహాస్ కలయికలో రాబోతున్న క్రేజీ మల్టీస్టారర్ 'మండాడి'. మతిమారన్ పుగళేంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రం మత్స్యకారుల జీవితాల నేపథ్యంలో సాగే ఒక ఇంటెన్స్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. నటుడు సూరి ఇప్పటికే 'విడుతలై' వంటి చిత్రాలతో తన నటనా విశ్వరూపాన్ని చూపించగా, తెలుగులో విభిన్నమైన పాత్రలతో ఆకట్టుకుంటున్న సుహాస్ ఈ చిత్రంలో ఒక కీలక పాత్ర పోషించడం విశేషం. వీరిద్దరి కలయిక సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఈ సినిమాలో మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సీనియర్ నటుడు సత్యరాజ్, రవీంద్ర విజయ్ వంటి హేమాహేమీలు ముఖ్య పాత్రల్లో కనిపించబోతున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతం అందిస్తున్నారు. ఎల్రెడ్ కుమార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ పనులు చివరి దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను ఆగస్ట్ 13న థియేటర్లలోకి తీసుకురావాలని చిత్రబృందం ప్లాన్ చేస్తున్నట్లు టాక్.

BCINEET OTT DISTRIBUTION RELEASE

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

సంపుటి : 01 | సంచిక : 122 | శుక్రవారం | 15-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938



## బంపర్ ఆఫర్ కొట్టేసిన పూజా హెగ్డే

టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డేకు గత కొద్ది కాలంగా బ్యాడ్ టైమ్ నడుస్తోంది. ఆమె చేసిన సినిమాలన్నీ బాక్సాఫీసు వద్ద ఆశించినంత స్థాయిలో మెప్పించలేకపోతున్నాయి. అయినప్పటికీ అమ్మడు క్రేజ్ ఏమాత్రం తగ్గడంలేదు. కోలీవుడ్,బాలీవుడ్, టాలీవుడ్, మాలీవుడ్ ఇండస్ట్రీలోని స్టార్ హీరోల సరసన చాన్స్ దక్కించుకుంటూ దూసుకుపోతోంది. ఈక్రమంలో తాజాగా, పూజా హెగ్డే గురించి ఒక అదిరిపోయే అప్‌డేట్ ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. గత కొంతకాలంగా సరైన సక్సెస్ లేక ఇబ్బంది పడుతున్న ఈ అమ్మడు ఒక మెగా ఆఫర్‌ను అందుకున్నట్లు టాక్. 2022లో ఎఫ్-3లో కనిపించగా.. దాదాపు నాలుగేళ్ల విరామం తర్వాత పూజా హెగ్డే మళ్లీ టాలీవుడ్ తెరపై మెరవబోతోంది. అది కూడా సాదాసీదా సినిమాతో కాదు.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సెన్సేషనల్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో రాబోతున్న భారీ ప్రాజెక్ట్ 'ఏఏ-23'లో పూజా హీరోయిన్‌గా ఎంపికైనట్లు సమాచారం.

ఈ సినిమా కోసం మేకర్స్ ఆమెను సంప్రదించగా, లోకేష్ చెప్పిన కథ, తన పాత్ర నచ్చడంతో పూజా వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందని టాక్. త్వరలోనే షూటింగ్‌లోనూ పాల్గొనబోతున్నట్లు సోషల్ మీడియాలో పలు పోస్టులు వైరల్‌గా మారాయి. కాగా.. గతంలో 2020లో వచ్చిన అలా వైకుంఠపురంలో, దువ్వాడ జగన్నాథం వంటి సినిమాలో అల్లు అర్జున్, పూజా హెగ్డే జోడీ వెండితెరపై మ్యాజిక్ చేసింది. ఈ చిత్రాలు మంచి టాక్ రాబట్టుకోవడమే కాకుండా, వీరిద్దరి కెమిస్ట్రీకి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇప్పుడు మళ్లీ ఇన్నాళ్ల తర్వాత ఈ హిట్ పెయిర్ ముచ్చటగా మూడోసారి కలిసి నటిస్తుండటంతో అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ప్రస్తుతం పూజా హెగ్డే కేవలం తెలుగులోనే కాదు, కోలీవుడ్, బాలీవుడ్‌లోనూ ఫుల్ బిజీగా ఉంది. కోలీవుడ్ స్టార్ విజయ్ 'జన నాయగన్', మలయాళంలో దుల్కర్ సల్మాన్‌తో 'డిక్యూ-41' చిత్రాలతో పాటు హిందీలో 'హై జవానీతో ఇష్క్ హోనా హై' వంటి సినిమాల్లో నటిస్తోంది.



## కేన్స్ 2026 రెడ్ కార్పెట్‌పై అలియా భట్ మ్యాజిక్



ప్రపంచ సినీ, ఫ్యాషన్ ప్రియుల దృష్టిని ఆకర్షించే ప్రతిష్ఠాత్మక వేడుక కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ మరోసారి తన స్టైలిష్ లుక్‌తో అందరి మనసులు దోచుకున్నారు. ఫ్రెంచ్ రివియేరాలో ఉదయం కలల ప్రపంచాన్ని తలపించేలా కనిపించిన అలియా, సాయంత్రం రెడ్ కార్పెట్‌పై మరింత గ్లామరస్‌గా మెరిసి అంతర్జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించారు. లొరియల్ పారిస్ బ్రాండ్ అంబాసిడర్‌గా కేన్స్ రెడ్ కార్పెట్‌పై అడుగుపెట్టిన అలియా, ప్రముఖ డిజైనర్ తమరా రాల్ఫ్ రూపొందించిన ప్రత్యేక గౌన్‌లో కనిపించారు. బ్లష్ పింక్ షేడ్‌లో రూపొందిన ఈ స్ట్రాప్‌లెస్ గౌన్ ఆమెకు అద్భుతమైన ఎలిగెన్స్‌ను తీసుకొచ్చింది.

ఈ గౌన్‌లో కర్వ్డ్ బస్టియర్ నెక్‌లైన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే కార్సెట్ స్టైల్ బాడిస్ ఆమె ఫిట్‌నెస్‌ను మరింత హైలైట్ చేసింది. ఇక గౌన్‌కు జతగా చేతుల చుట్టూ వేసుకున్న దుపట్టా తరహా డ్రేప్ మొత్తం లుక్‌కు ఇండియన్ టచ్‌ను తీసుకొచ్చింది. పాశ్చాత్య ఫ్యాషన్‌లో భారతీయ శైలిని మిళితం చేసిన ఈ డిజైన్ ఫ్యాషన్ ప్రియులను ఆకట్టుకుంది. అలియా మినిమల్ జువెలరీ, సాఫ్ట్ మేకప్, సింపుల్ హెయిర్ స్టైల్‌తో రెడ్ కార్పెట్‌పై రాయల్ లుక్‌లో కనిపించారు. ఆమె చిరునవ్వు, ఆత్మవిశ్వాసం ఈ లుక్‌ను మరింత ప్రత్యేకంగా మార్చాయి. కేన్స్‌లో అలియా చేసిన ఈ స్టైల్ స్టేట్‌మెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ఫ్యాన్స్‌తో పాటు ఫ్యాషన్ విమర్శకులు కూడా అలియా లుక్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. భారతీయ సాంప్రదాయాన్ని ఆధునిక ఫ్యాషన్‌తో మేళవిస్తూ అలియా మరోసారి గ్లోబల్ ఫ్యాషన్ ఐకాన్‌గా తన స్థాయిని చాటుకున్నారని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా కేన్స్ వేదికపై భారతీయ నటీమణులు తమ ప్రత్యేక ఫ్యాషన్ స్టైల్స్‌తో ఆకట్టుకుంటుండగా, ఈసారి అలియా భట్ తన సొగసైన రెడ్ కార్పెట్ లుక్‌తో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. అలియా లుక్స్ ప్రస్తుతం నెట్టింట తెగ హల్‌చల్ చేస్తున్నాయి.

## టైమ్ ట్రావెల్ కామెడీతో శర్వానంద్ కొత్త ప్రయోగం

టాలీవుడ్ హీరో శర్వానంద్ ప్రస్తుతం వరుస విజయాలతో మంచి జోష్‌లో ఉన్నారు. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలైన 'నారీ నారీ నడుమ మురారి' కుటుంబ ప్రేక్షకులను అలరించి బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. అలాగే ఇటీవల విడుదలైన మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంలో తెరకెక్కిన 'బైకర్' కూడా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందింది. ఈ విజయాల ఊపుతో శర్వానంద్ ఇప్పుడు వరుసగా విభిన్న కథలను ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న 'భోగి' చిత్రంలో శర్వానంద్ నటిస్తున్నారు. 1960ల నాటి నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి కథానాయికలుగా కనిపించనున్నారు. ఈ సినిమా చిత్రీకరణ వేగంగా కొనసాగుతోంది.

ఇదిలా ఉండగా, ఇప్పుడు శర్వానంద్ తన తదుపరి చిత్రాన్ని హాస్య కథా చిత్రాల దర్శకుడు శ్రీను వైట్లతో చేయడానికి సిద్ధమైనట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో శ్రీను వైట్ల మార్క్ కామెడీకి తోడు 'కాలయానం' అనే వైవిధ్యమైన అంశాన్ని జోడిస్తున్నట్లు సమాచారం. హాస్యంతో పాటు సైన్స్ ఫిక్షన్ అంశాలు కలిస్తే ప్రేక్షకులకు కొత్త తరహా అనుభూతి కలుగుతుందని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మొదట ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వారు ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారని సమాచారం. ఇప్పుడు ఈ చిత్రాన్ని నిర్మాత అనిల్ సుంకర తన నిర్మాణ సంస్థ ద్వారా నిర్మించబోతున్నట్లు తెలుస్తోంది. 'నారీ నారీ నడుమ మురారి' తర్వాత శర్వానంద్-అనిల్ సుంకర కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు నెలకొన్నాయి.

జులై 2026 నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని, వచ్చే సంక్రాంతికి చిత్రాన్ని విడుదల చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు సమాచారం. ఇక హీరోయిన్ ఎంపిక విషయంలో కూడా ఆసక్తికర చర్చ సాగుతోంది. తొలుత పూజా హెగ్డే, మమితా బైజు పేర్లు వినిపించినా, తాజా సమాచారం ప్రకారం మిస్ ఇండియా రన్నరప్ మానస వారణాసిని హీరోయిన్‌గా ఎంపిక చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న ఈ తెలుగమ్మాయి, శర్వానంద్ సరసన నటించేందుకు అంగీకరించినట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.ఒకవేళ ఇదే నిజమైతే శర్వానంద్-మానస జోడీ వెండితెరపై కొత్త ఫీల్‌ను తీసుకురావడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం కథా పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే చిత్రబృందంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సమాచారం.

BCINEET OTT DISTRIBUTION RELEASE

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

సంపుటి : 01 | సంచిక : 122 | శుక్రవారం | 15-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938

## “జయహో” చిత్రం పాటను విడుదల చేసిన మంత్రి కందుల దుర్గేష్

- ‘ఓ నాన్న... నువ్వంటే’ అంటూ ఎమోషనల్ గా సాగే గీతం విని భావోద్వేగానికి లోనైన మంత్రి కందుల దుర్గేష్
- సామాజిక నేపథ్యంలో చిత్రాన్ని నిర్మించిన టీమ్ కు అభినందన..ఆల్ ది బెస్ట్ చెబుతూ ఈ చిత్రం అఖండ విజయం సాధించాలని ఆకాంక్షించిన మంత్రి దుర్గేష్









అమరావతి: నేటి తరానికి సామాజిక సందేశాన్నిస్తూ.. మానవతా, నైతిక విలువలు కథాంశంగా తెరకెక్కుతున్న “జయహో” చిత్రంలోని ‘ఓ నాన్న... నువ్వంటే’ అంటూ ఎమోషనల్ గా సాగే గీతాన్ని మంత్రి కందుల దుర్గేష్ గురువారం సచివాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ నేతాజీ కొడియార్ ఆధ్వర్యంలో జయహో చిత్ర టీమ్ మంత్రి కందుల దుర్గేష్ ను సచివాలయంలోని ఛాంబర్ లో కలవగా ఆయన వెంటనే స్పందించి ఆ పాటను విని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా చిత్ర బృందాన్ని అడిగి సినిమా వివరాలు తెలుసుకున్నారు. యువతరానికి మంచి సందేశాన్నిస్తూ నిర్మాణాత్మక విలువలతో రూపొందిస్తున్న సినిమాను ప్రతి ఒక్కరూ తప్పకుండా చూడాలని కోరారు. తాను విన్న ఓ నాన్న... నువ్వంటే పాట తన మనసును హత్తుకుందన్నారు. ఇలాంటి చిత్రాలు మరిన్ని రావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియా ప్రభావం, ఫోన్ అడిక్షన్, డ్రగ్స్, మద్యం వంటి చెడు అలవాట్లతో పెడదోవ పడుతున్న నేటి యువత భవిష్యత్ కోసం, వాళ్ళ కలల సాకారం కోసం, తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని అంతర్లీనంగా చెబుతూ మంచి సందేశాత్మక చిత్రాన్ని అందించే ప్రయత్నం చేసిన నంది అవార్డు గ్రహీత, దర్శకుడు దుద్యాల కోటేంద్రను ప్రత్యేకంగా అభినందించారు.గతంలో అనితా ఓ అనితా అంటూ విరహ గీతం తో ఫేమస్ అయి, రైల్వే ట్రాక్ అనే ఫీచర్ ఫిల్మ్ తో నంది అవార్డు అందుకున్న దర్శకుడు దుద్యాల కోటేంద్రను ప్రత్యేకంగా ప్రశంసించారు. చిత్రంలో సీనియర్ నటి ఇంద్రజ లీడ్ రోల్ లో నటిస్తున్నారని, జయ సూర్య పిక్చర్స్ బ్యానర్ పై డి.జయ పామమ్మ నిర్మాతగా రూపొందుతున్న ఈ సినిమా అఖండ విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ ను పూర్తి చేసుకున్న ఈ సినిమా... తదుపరి షెడ్యూల్ ను ఈనెల చివరి వారం నుంచి మొదలు పెట్టనుందని చిత్ర యూనిట్ తెలిపారు. ఏపీలోని నంద్యాలలో షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రానికి, అదే విధంగా ఆంధ్రప్రదేశ్ లో చిత్రీకరించే సినిమాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఖచ్చితంగా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా మూవీ యూనిట్ కు బెస్ట్ విషెస్ తెలియజేశారు.

## జనాలు అందుకే థియేటర్‌కి రావడం లేదు



ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో నిర్మాతలు మరియు ఎగ్జిబిటర్ల మధ్య రెవెన్యూ షేరింగ్ విషయంలో పెద్ద ఎత్తున వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. నిన్న ఎస్‌వీసీ శిరీష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం టికెట్ ధరలను పెంచుకునేందుకు అనుమతి ఇచ్చినా కూడా తాము సింగిల్ స్క్రీన్ థియేటర్లలో టికెట్ ధరలను పెంచబోమని స్పష్టం చేశారు. దీనిపై మైత్రి రవిశంకర్ స్పందిస్తూ.. గతంలో వార్ 2, అఖండ 2, కూలీ వంటి భారీ సినిమాలు వచ్చినప్పుడు ఎగ్జిబిటర్ల కష్టాల గురించి ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు.

ఇప్పుడు వారి చేతిలో పెద్ద సినిమాలు లేకపోవడంతోనే సడన్‌గా ఈ అంశాన్ని ముందుకు తెస్తున్నారని అన్నారు. అలాగే సింగిల్ స్క్రీన్ థియేటర్లను అద్భుతంగా అభివృద్ధి చేస్తే ప్రేక్షకులు తప్పకుండా థియేటర్లకు వస్తారని చెప్పారు. మొదట విమల్ థియేటర్‌కు పెద్దగా ప్రేక్షకులు వచ్చేవారు కాదని, కానీ కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఆ థియేటర్‌ను డెవలప్ చేసిన తర్వాత ఇప్పుడు భారీగా జనాలు వస్తున్నారని వివరించారు. ఇక ఈ సమావేశంలో నాగ వంశీ కూడా గట్టిగానే స్పందించారు. ప్రస్తుతం ఇండస్ట్రీ చాలా కష్టాల్లో ఉందని, సంక్రాంతి సీజన్ తర్వాత పెద్దగా ఏ సినిమాకు ప్రేక్షకులు థియేటర్లకు రాలేదని అన్నారు.

త్వరలో విడుదల కాబోతున్న పెద్ది సినిమాకు మంచి కలెక్షన్లు రావాలని ఇండస్ట్రీ మొత్తం కోరుకుంటోందని తెలిపారు. అలాగే ప్రేక్షకులు థియేటర్లకు రాకపోవడానికి ప్రధాన కారణం టికెట్ ధరలు 50 లేదా 100 రూపాయలు పెరగడం కాదని, పాప్కార్న్ మరియు కూల్ డ్రింక్స్ ధరలు అధికంగా ఉండటమేనని నాగ వంశీ వ్యాఖ్యానించారు. వాటి ధరలను తగ్గిస్తే సాధారణ ప్రేక్షకులు మళ్లీ థియేటర్లకు వస్తారని చెప్పారు. మొత్తంగా ప్రస్తుతం తెలుగు సినిమా పరిశ్రమలో నిర్మాతలు మరియు ఎగ్జిబిటర్ల మధ్య వివాదం తీవ్ర స్థాయిలో కొనసాగుతోంది.

## ఇరుముడి కోసం ‘విల్లాల వీరుడు..వీరమణికంఠుడు’




మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా చిత్రం ‘ఇరుముడి‘. శివ నిర్వాణ దర్శకత్వంలో మైత్రి మూవీస్ నిర్మిస్తున్న ఈ సినిమాపై రవితేజ ఫ్యాన్స్ ఎన్నో అంచనాలు పెట్టుకున్నారు. తాజాగా ఈ సినిమా నుండి ఒక అదిరిపోయే అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో ఒకప్పటి ఐకానిక్ భక్తి గీతం “విల్లాల వీరుడు.. వీరమణికంఠుడు.. ఎక్కినాడు బంగారు పల్లకి“ సాంగ్ రీమిక్స్ ఉండబోతున్నట్లు సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ కన్ఫర్మ్ చేసారు.

దర్శకుడు శివ నిర్వాణ రూపొందిస్తున్న ఈ చిత్రంలో రవితేజ అయ్యప్ప స్వామి భక్తుడిగా కనిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అయ్యప్ప భక్తులకు అత్యంత ఇష్టమైన “ఎక్కినాడు పల్లకి.. బంగారు పల్లకి” అనే పాటను రీమిక్స్ చేయాలని చిత్ర బృందం నిర్ణయించింది. ఈ పాట రీమిక్స్ గురించి ఫ్యాన్స్ నుండి భారీగా రిక్వెస్ట్‌లు వచ్చాయని వారి కోరిక మేరకు ఈ ఐకానిక్ ట్రాక్‌ను మరింత ఎనర్జిటిక్‌గా రీమిక్స్ చేస్తున్నారు. రవితేజ ఎనర్జీకి ఈ క్లాసిక్ సాంగ్ తోడైతే థియేటర్లు దద్దరిల్లడం ఖాయమని ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు ‘ఇరుముడి’ చిత్రం కేవలం భక్తి నేపథ్యంలోనే కాకుండా బలమైన తండ్రీ–కూతుళ్ల ఎమోషన్ చుట్టూ తిరుగుతుంది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాలో ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బేబీ నక్షత్ర రవితేజ కుమార్తె పాత్రలో కనిపిస్తోంది. ఈ ఏడాది చివరలో ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. అటు ఫ్యాన్స్ కూడా ఈ సినిమాతో సూపర్ హిట్ కొట్టి రవితేజ సక్సెస్ ట్రాక్ ఎక్కుతాడని ధీమాగా ఉన్నారు.

## ‘కరుప్పు’ రిలీజ్ వాయిదా టికెట్ డబ్బులు వాపస్



సూర్య హీరోగా ఆర్జె బాలాజీ డైరెక్షన్ లో తెరకెక్కిన చిత్రం కరుప్పు. డ్రీమ్ వారియర్ పిచర్స్ బ్యానర్ పై ఎస్ఆర్ ప్రభు- ఎస్ఆర్ ప్రకాష్ బాబు నిర్మించిన కరుప్పు గురువారం వరల్డ్ వైడ్ గా విడుదల కావాల్సిఉండగా చివరి నిమిషంలో వాయిదా పడింది. దాంతో ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫారమ్‌ల నుండి ఈ సినిమా షోలు క్యాన్సిల్ చేస్తున్నారు. ఎర్లీ మార్నింగ్ షోస్ కు బుక్ చేసిన టికెట్స్ ని రద్దు చేసి రిఫండ్ చేసారు. అభిమానులను మరియు ప్రేక్షకులను ఆందోళనకు గురిచేస్తోంది. అడ్వాన్స్ బుకింగ్స్ పరంగా ఈ సినిమా మంచి స్పీడ్ చూపించింది. సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ అయి భారీ ఓపెనింగ్ ఉంటుందనుకున్న టైమ్ లో వాయిదా పడింది. ఈ సినిమా రిలీజ్ కు ఆర్థిక సమస్యలు ప్రధాన అడ్డంకిగా మారాయని సమాచారం ప్రకారం. సినిమా విడుదలకు క్లియరెన్స్ రావాలంటే దాదాపు 50 కోట్ల రూపాయల బకాయిలను చెల్లించాల్సి ఉందట. ఈ భారీ మొత్తాన్ని సర్దుబాటు చేసేందుకు మేకర్స్ కిందా మీదా అవుతున్నారు. కేవలం ఇండియాలోనే కాకుండా ఓవర్సీస్ లోను ముఖ్యంగా యూఎస్ఏ లోని ప్రముఖ థియేటర్ చైన్స్ గురువారం జరగాల్సిన ప్రీమియర్ షోలను రద్దు చేయడమే కాకుండా, వీకెండ్ మొత్తం షోలను ప్లాట్‌ఫారమ్‌ల నుండి తొలగించాయి.